Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 5-12-42 ★ No. 221

ఇండియాకు కాలనీలకు బ్రిటను సామాన్యప్రజలకు నూతనవ్యవస్థ అనువర్తింపచేయు ఉద్దేశంలేదు

కాలహరణం ఉపద్రవకరం

బ్రిటనుకు

సి. ఆర్. హెచ్చరిక

బ్రిటిష్ కాలనీలపాలనావిధాన విమర్శ

మద్రాసు, డిసెంబరు 4:—

శ్రీ సి. రాజగోపాలాచారి గారు అ. ప్రె. ద్వారా యీ క్రిందిప్రకటనజేసిరి: లిన్‌లిత్‌గో ప్రభువుస్థానే క్రాన్‌బరన్ ప్రభువు ఇండియా వైస్రాయిగా వస్తారంటున్నారు. ఈ సమయంలో ఆయన బ్రిటిషు కాలనీల పాలనావిధానం, బ్రిటిషు సామ్రాజ్యసంరక్షణా భారపవిత్రపైఖరి వివరించినవిధం చాలా ముఖ్యమైనది. ఏదోవిధంగా వాగాడంబరంతో యెన్నో ఆభాసలు బయల్పడుతూ ఉంటవి

వాదంలోని ఆభాసం

గోల్‌కీపరుగా మంచివాడున్నా ఒక ఫుట్‌బాలు పందెం పోయింది. అటువంటప్పుడు రెండో పందానికి గోల్‌కీపరు అక్కరలేదు. క్రాన్‌బరన్ ప్రభువుప్రకటనలో యిదే ఆభాస ఉంది. కులయా బర్మాదేశాలు అచట ప్రజలకు ప్రభుత్వవ్యవహారాలలో సౌక్యంలేనందువల్ల పోలేదని ఆయనఅభిప్రాయం. తాయిలాంకు ఫిలిప్పయినులు స్వపరిపాలనమున్నా లొంగిపోయినవట. అందుచేత ఆయుధబలం యెక్కువగా ఉండవలెనంటారు. బ్రిటిషు సామ్రాజ్యవిధానం విషయం బాధపడవద్దని వారి వాదం.

ఆయుధబలం ప్రజాసహకారం

లెక్కప్రకారం చూస్తే ఆయుధబలం ఉండాల్సిందే కాని సామ్రాజ్యప్రధాన స్థానాని కెంతో దూరంలో ఉన్న దేశాల రక్షణకు తగిన ఆయుధబలం ప్రజలకు ప్రభుత్వానికి ఉండే సంబంధం మీద, యుద్ధం విషయంలో వారి వైఖరిమీద ఆధారపడిఉంటుంది. సైనిక బలమెంత ఉన్నా ప్రజా సహకారం చాలా అవసరమనే సత్యాన్ని బ్రిటిషుకాలనీల పాలనావిధానంలో ఉన్న క్లిష్టత్వాన్ని గూర్చి యెంతచక్కగామాట్లాడినా మరుగుపరచలేరు. ఈ సత్యాన్నే యీమధ్య యుద్ధంలో గెలవాలని అత్యుత్సాహంతో ఉన్న యుద్ధతంత్రజ్ఞులు, రాజకీయవేత్తలు అయిన ముఖ్యులే ఒప్పుకున్నట్లు న్యూయార్కునుంచి వచ్చిన వార్తలలో గలదు. బ్రిటిషు యుద్ధతంత్రజ్ఞులు మాత్రం యీ విషయం మాట్లాడరు. మాట్లాడినా బ్రిటిషుసామ్రాజ్య పటుత్వాన్ని గురించి మాట్లాడెదరు. ఫుట్‌బాలు పందెములలో మంచిగోల్‌కీపరున్నా ఓడవచ్చు, పనికిమాలినవాడున్నా గెలవవచ్చు. కాని మంచికాప్టెను అదృష్టం మీద పూర్వానుభవాలమీద ఆధారపడక అన్నివిషయాలు క్రమంగా వున్నవా లేవా అని చూచుకొనును. పోయేపోతుందని పూరుకోరు.

యుద్ధతంత్రంలో ప్రజలకుగలస్థానం

యుద్ధతంత్రంలో రక్షణవిధానమున సైనికబలమునకు వెనుక గోల్‌కీపర్లు ప్రజలే. వారు తృప్తిగల్గి అశాంతి లేకుండా ఉండేట్లు చూడటం చాలా ముఖ్యం. అందుచేతనే ప్రస్తుతం నాగరకతకు యేర్పడిన మహావిపత్తులో భారతరాజ్యాంగ సమస్య ప్రాధాన్యాన్ని వహిస్తున్నది. దీన్ని యిప్పుడు యేదో విధంగా దాటేయ్యటం తేలివిగా కన్పించవచ్చుగాని ఈ విషయములో కాలహరణం చాలా ప్రమాదకరం.

నాలుగువిధాలు ప్రమాదాలు

ఇందులో నాలుగు ప్రమాదాలను జేస్తున్నారు. ఒక్కటి భారతరాజ్యాంగపరిస్థితికి మిత్రమండలి యుద్ధతంత్రానికి సంబంధం లేదనుకోటం; భారతసమస్య బ్రిటిషుప్రభుత్వంవారికి సంబంధించిన దనుకోటం రెండోది; మూడోది భారతరాజ్యాంగప్రతిష్టంభం మతసంస్థలకు ఆ నాయకులకు సంబంధించిన దనుకోటం; నాల్గోది మతసఖ్యం లేకపోవటం, అని లేదని ఆదుర్దాపడక బ్రిటిషు సామ్రాజ్యతత్వం ఆ విధంగా నడవటానికి మతవిభేదాలు కారణంగా ఉంటూ ప్రభుత్వమునకు బలము నిస్తున్నది. మిత్రరాజ్యాలు యీ యుద్ధంలో గెలిచి శాంతిని స్థాపింపగోరే యెడల భారతదేశం విషయంలో అనుసరిస్తున్న విధానంలో యీ నాలుగు తప్పులు తొలగిపోవలెను.

అలహాబాదు ప్రయాణము

మదరాసు, డిసెంబరు 5:—

అలహాబాదులో వచ్చేవారాంతం సర్ తేజ బహదూరు సప్రూగారి రేర్పరచిన నాయకుల యిష్టాగోష్ఠి సభకు శ్రీ సి. రాజగోపాలాచారిగారు సోమవారం బయలుదేరి అలహాబాదుకు ఢిల్లీమీదుగా పోయెదరు.

లావలు ఆధిపత్యాన నూతన ప్రభుత్వము

మార్షలు పెటేను పదభ్రష్టత

న్యూయార్కు, డిశంబరు 4:—

మార్షల్ పెటెయిను అధికారములు తొలగింపబడినవనియు, లావాలు యాజమాన్యమున జర్మనీకి పూర్తిగా తోడ్పడు ప్రభుత్వము విషిలో నేర్పడుచున్నదనియు, న్యూయార్కుకు నేడు వార్తలువచ్చినవి.

మంత్రివర్గ సమావేశంలో పెటేను ప్రకటన

నవంబరు26 తేదీన జరిగిన మంత్రివర్గసభలో "ఇకమీదట మీ క్షేమమునకు నేనుబాధ్యత వహింపజాలనందుకు చింతించుచున్నాను. ప్రతివాడు స్వశక్తిపై నాధారపడవలసిన సమయము వచ్చినది" అని చెప్పినట్లు ఒకవార్తలోకలదు. అనాక్రమిత ఫ్రాంసులోనికి నాజీలు ప్రవేశించుట మార్షల్ పెటెయినకు ఆశ్చర్యము కలుగజేసెను. కాని ఆయన అడ్డుమాటాడకుండ లావాలు వారించెనని వార్తలుకలదు. ఒకవైపున మార్షల్ పెటెయినకును మరియొకవైపున లావాలు నాజీలకును సంఘర్షణ జరుగుచుండెననియు, అరెస్టులో నుండకపోయినను మార్షల్ పెటెయిను ఎడతెగని కాపలాక్రింద నుండెననియు ఫ్రాన్సులో చాలమంది చెప్పినట్లుగూడ వార్తలు వచ్చినవి.

టులాను సంఘటనకు హిట్లరు ఆగ్రహం

ఫ్రాన్సు ప్రముఖుల అరెస్టులు

లండన్, డిసెంబర్ 4:—

రాయిబరు రాజ్యాంగ విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

టూలాను లేవులో ఫ్రెంచి నావలను విధ్వంసము చేసినందులకు హిట్లరు కసితీర్చుకొనుచున్నాడు. ఫ్రాంసునందలి రిపబ్లికను నాయకుల అరెస్టులు ప్రారంభమైనవి. అరెస్టయినవారిలో మాజీప్రధాని హిరియటు, ఫ్రెంచి కార్మికసమితి మాజీ నాయకుడును, చాల పలుకుబడి కలవాడునను లియాన్ బ్లూమ్‌కు మున్నగువారు కలరు.

ఫ్రెంచి నాయకుల అరెస్టులు

విషీవార్తలను పురస్కరించుకొని రోము రేడియో ఈ క్రిందిప్రకటన గావించెను:—

మాజీప్రధాని హిరియటు, సుప్రసిద్ధ ఫ్రెంచి ఆటగాడును విషీ వ్యాయామశాఖ కమిషనరను జీన్‌బరోట్రూ, ఫ్రెంచి టి. యు. సి. మాజీ అధ్యక్షుడును బ్లమ్ మంత్రివర్గములో విదేశాంగ వ్యవహారముల సహాయ కార్యదర్శిగానుండిన లియాన్ జాహక్సు, సుప్రసిద్ధ గ్రంథకర్త ఫ్రాంకాయిస్ డీటాసన్ గారును అరెస్టయిరి. టాసన్‌గారు హిట్లరునుగూర్చి ఒక గ్రంథము వ్రాసియుండిరి.

కఠినదండనలు

హిట్లరు ఫ్రాంసులో ఈ క్రింది మార్పులు చేసినట్లు పారిస్, విషీరేడియోలు అంగీకరించినవి. కమ్యూనిజమునను, విద్రోహచర్యలకును మరణదండన (2) ఆయుధములు కలిగియున్నందుకు, జైదీలు తప్పించుకొని పోవుటకు సహాయము చేసినందుకు మరణదండనను (3) లయన్సు, టౌలూజ్ లలో 'గాలిస్టుల'ందరిని పట్టివేయుట (4) ఫ్రెంచి యుద్ధవిరామ సైన్యమును నిరాయుధమొనర్చి దానిస్థానే ఎస్. ఎస్. గార్డులతోగూడిన కొత్తసైన్యము నేర్పరుచుట.

తిరుగుబాటుదారును విచారించుటకు మంత్రివర్గ నిర్ణయము

విషీ, డిసెంబర్ 4:—

జనరల్ గిరాడు ఉత్తరఆఫ్రికాలో మిత్రమండలితో చేరెనని విని దక్షిణఫ్రాంసులో తిరుగుబాటుచేయ ప్రయత్నించిన జనరల్ డిలాటర్ డీటాసిగ్నిని కోర్టులో విచారించుటకు నేడు లావాలు మంత్రివర్గము వారు నిశ్చయించిరి. ఈతడు స్వయముగా వచ్చి పోలీసుల వశమయ్యెనని తరువాత విషీ ప్రకటన తెలిపెను. తిరుగబడు ఫ్రెంచి సేనలకు ప్రధానాధికారి కావలెనని అతడు సంకల్పించినట్లు విషీ ప్రకటన తెలుపుచున్నది.

మునిగిపోయిన నావలను వెకితీయుట

టులానులో నాశమైన నావలను పైకి తీయు విషయమునుగూడ నేడు మంత్రివర్గము వారు విచారించిరి. కాని యెట్టి నిర్ణయమును చేసిరో తెలియదు. సేవను, నౌకాదళమును ఆయుధ విరహితము గావించువిషయమై మంత్రివర్గమువారు నిర్ణయములు చేసిరి. అని విషీ న్యూస్ ఏజన్సీ తెలుపుచున్నది. సభకు లావాలు అధ్యక్షత వహించెను.

చీనాయుద్ధం

నష్టమైనప్రదేశము లన్నిటిని చీనావారు తిరిగి పట్టుకొనిరి

చుంకింగు, డిసంబరు 4:—

నవంబరు 29 తేదీన జపానువారు పోటు ప్రారంభించినపట లగాయతు, ఉత్తర ఆన్‌హే రాష్ట్రములో చీనావారి చేతులనుండి జారిపోయిన స్థానపరములు నన్నిటిని చీనావారు తిరిగి వశపరచుకొనిరని నేడు చీనా అధికారులు ప్రకటించిరి.

చెకియాంగు ప్రాంతాన జపాను యుద్ధనావలు

చుంకింగు, డిశంబరు 4:—

షాంగుహేకు దక్షిణమంగ చెకియాంగు ప్రాంతాన దాదాపు 20 జపాను యుద్ధనావలముతాకనుపడిన దనియు, ఈ నావలు ఎచ్చటికి పోవుచున్నవో తెలియలేదనియు ఒక చైనా సైనికాధికారి చెప్పెను.

ఎల్ ఆగేలానద్ద జర్మను టాంకుదళములు

శత్రువుల డెస్ట్రాయరు నావపై బాంబులు

కైయిరో, డిసెంబరు 4:—

ఎల్ ఆగేలా వద్ద జర్మను టాంకుదళములు రెండున్నూ ఒక శాఖల దళమున్నూ చేరియున్నవి. ఈ జర్మను సైనికదళములు యీజిప్టునుండి వారిపోయినప్పుడు చాలా నష్టపడెను. కాని, క్రొత్త జర్మనుసేనలున్నూ ఆయుధ సామగ్రియున్నూ ఇచటి జర్మను సేనకు వచ్చిచేరెను.

ఇటాలియను ప్రకటన

రోము, డిశంబరు 4:—

నేడు ఇటాలియను ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

పైరెనైకాలోని బ్రిటిష్ దుర్గమస్థానములపై జర్మను ఫిరంగులు కాల్చబడుచున్నవి. బ్రిటిషువిమానాలు సిసిలీలో అనేకప్రదేశాలపై బాంబులువేసెను.

శత్రువుల డిస్ట్రాయరునావపై బాంబులు

రాస్ ఎల్ సాబిలోని లేవుమీద బ్రిటిష్ విమానాలు బాంబులు వేసెను.

టాబ్రూకునద్ద ఒక శత్రువిమానం పడగొట్టబడెను. మరొకటి సముద్రంమీద ఎసలుచుండగా పడగొట్టబడెను. సముద్రంమీద ఒక శత్రు డెస్ట్రాయరునావ పోవుచుండగా దానిమీద బ్రిటిష్‌విమానం బాంబులువేసెను. ఈ విమానదాడులలో మన విమానం ఒక్కటిమాత్రమే తిరిగిరాలేదు.

కామన్సుసభలో స్వతంత్ర కార్మికపక్షం సభ్యుల విమర్శ

రాజుగారి ఉపన్యాసంపై సవరణనిరాకరణ

లండను, డిశంబరు 4:—

నేటిదినం కామన్సుసభలో రాజుగారి ఉపన్యాసమునకు స్వతంత్ర కార్మికపక్షమువా రుపపాదించిన సవరణ అత్యధికసంఖ్యాకులచే నిరాకరింపబడెను.

ఇండిపెండెంటు లేబర్ పార్టీ ప్రతిపాదించిన సవరణ 312-5 వోట్లచే నిరాకరింపబడెను. సవరణను ప్రతిపాదించిన సభ్యుడు ఈక్రింది విధముగా చెప్పెను:—బ్రిటనులో గొప్ప సాంఘిక అసమత్వములను తొలగించి సామాన్యప్రజలకు క్షేమము కలుగజేయుటకు చట్టములు తయారుచేయబడునను వాగ్దానం రాజు ఉపన్యాసంలో లేదు. భారతదేశములోను, కాలనీలలోను నూతన వ్యవస్థ యేర్పరుచుటకు అందులో వాగ్దానమేమియులేదు. ఒక్క బ్రిటనులో మాత్రమే గాక, సామ్రాజ్యమంతట మార్పులు జరుగవలెనని మేము కోరుచున్నాము. ప్రపంచమునందలి మూలమూల ప్రదేశములలో నల్లవాళ్లను, శ్వేతజాతులవారు స్వలాభమునకై ఉపయోగించుకొనుచున్నారు. ప్రజాప్రతినిధి ప్రభుత్వముద్వారా తమ అభిప్రాయము ప్రకటించుహక్కు వారికిలేదు. అన్ని సమస్యలకంటె బీదతనము బాపుసమస్య ముఖ్యమైనది. ఈ సమస్యను పరిష్కరించుచో విజయము కలుగును.

మాక్‌స్టన్‌గారు

మాక్‌స్టనుగారు ఉపపాదనను బలపరచుచు ఇట్లు చెప్పిరి: —

బీవరిడ్జినివేదిక అపహాస్యముచేయబడుచున్నది. బొంబాయి గవర్నరుగాను, ప్రధాన న్యాయమూర్తిగాను యిద్దరు కాన్సర్వేటివులను భారతదేశము పంపుచుండిరి. ఇదేనా నూతనవ్యవస్థ యనియు సామ్రాజ్యమందంతట కాన్సర్వేటివులే యుండవలెనా యని ఆయన యడిగెను.

అట్లీగారు

వస్తు సమృద్ధిని ఉపయోగించుకొనుట ప్రభుత్వవిధాన మనియు, ఆర్థిక విషయములలో పరస్పర సహాయము చేసికొనుటకై ప్రభుత్వమువా రిప్పుడు మిత్రమండలివారితో సమాలోచనలు జరుపుచుండిరనియు చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు ఉపప్రధాని అట్లీగారు చెప్పిరి. ఇండిపెండెంటు లేబర్ పార్టీ వారికి ప్రజాభిప్రాయము తెలియదనియు, ఇప్పుడు చేయు సేవపై నాగరికత ఆధారపడియుండుననియు, ఈ విషయ సమయమున అందరు తోడ్పడుచుండ ఇండిపెండెంటు లేబర్ పార్టివారు తోడ్పడుట లేదనియు అట్లీగారు చెప్పిరి.

ఫ్రెంచి కలోనియల్ సామ్రాజ్యము

అడ్మిరల్ డార్లను నాయకత్వము వహించెను

లండను, డిసెంబరు 5:—

అడ్మిరల్ డార్లను ప్రభుత్వగజెట్టులో ఈక్రిందిప్రకటన గావింపబడినట్లు మొరాక్కో రేడియో తెలియజేసెను:—

ఫ్రెంచి సామ్రాజ్యమునకు హైకమిషనరగు అడ్మిరల్ డార్లను ఫ్రెంచికలోనియల్ సామ్రాజ్యనాయకత్వమును స్వీకరించియున్నాడు. మరియు, ఆయన నౌకాదళమునకు, విమానదళమునకు, సైన్యమునకు సర్వసేనాధిపతిగా నుండును. ఆల్జీర్సునగరము ఫ్రాన్సుకు నిజమైన రాజధానిగా నుండును. ఫ్రెంచి పరిపాలన సాగుటకు ఫ్రెంచి ఇంపీరియల్ కౌన్సిలు బాధ్యతవహించును.

రాష్ట్రంలో ఆహారపదార్థాల ఎగుమతులు

పడవలలో పంపుటకు పర్మిటులు పొందవలెను

కోస్తావ్యాపార నిర్బంధములు

మదరాసు, డిశంబరు 4:—

కొందరు వర్తకులు కాకినాడనుండి తూతుకుడికి సముద్రంమీదుగ ఎక్కువగ బియ్యం రవాణాచేస్తున్నారు. తిన్నవెల్లి జిల్లాలో బియ్యం సమృద్ధిగ నున్నవి. ఒకప్పుడు తాత్కాలికంగా తగ్గినా తంబాపురునుండి తెచ్చుకోవాలికాని బెజవాడప్రాంతాలనుండికాదు. కావున యిటువంటివ్యాపారం సాగనిచ్చినచో ప్రభుత్వంవారు బియ్యం సరఫరాకు చేసిన ఏర్పాటులు చెడుటయేగాక, ఎగుమతి దిగుమతి వ్యాపారాలుగూడ తారుమారు కాగలవు. పైగా యీరాష్ట్రంలోనే ఒకప్రాంతం నుండి యింకొకప్రాంతానికి బియ్యం సముద్రంపై రవాణా అయినచో ఆసరకు చివరకు యితరరాష్ట్రాలకు గూడ పోవుటకు అవకాశ మేర్పడును.

కావున డిశంబరు 3 తేదీనుండి ధాన్యం, బియ్యం, రాగి, చోళ్లు, కంబు, కందులు, మినుములు, పెసలు, శనగలు, ఉలవలు, బెల్లం, పాటిబెల్లం సిలింసస్లయిసు కమిషనరగు అనుమతి లేనిది సముద్రంపై రవాణా చేయరూడదని ప్రభుత్వంవారు ఉత్తరువుచేసి గజిటులో ప్రకటించిరి.

గుడివాడనుండి బియ్యం ఎగుమతి

(ప్రత్యేకవిలేఖరి)

గుడివాడ, డిశంబరు 4:—

బియ్యంధర విపరీతంగ పెరిగిపోయున్నది. నేడు పెద్దబస్తా రూ 26-8-0. ధాన్యం బస్తా 11-2-0. కార్మికులు మధ్యతరగతి ప్రజలు చాల యిక్కట్టులు పడుచున్నారు. పదిరోజులనుండి ధర త్వరగ పెరిగిపోయింది. స్పెషలు గుడ్సుబండ్లలో ప్రతిరోజు 8000 బస్తాలు గుడివాడ రైల్వేస్టేషనునుండి సింహళము నకు పోవుచున్నవి. ఇవిగాక 15 దినములనుండి సుమారు 2000 బస్తాలు పడవలపైని, 1000 బస్తాలు ఎడ్లబండిపైని ప్రతిదినం బెజవాడకు పోవుచున్నవి.

బియ్యం, ధాన్యంధరలు ప్రభుత్వంవారు కంట్రోలుచేసి నియమించకున్నచో కార్మికుల ఆందోళన ఎక్కువగును. పొలంలో సంటమొగాన్నున్న ధాన్యంకూడ బస్తా రూ. 9-8-0 నొప్పన వర్తకులు బేరం నిర్ణయిస్తున్నారు.

బొంబాయి కొత్త-గవర్నరు

కర్నలు రై. ఆ. డి. జె. కాల్విల్

ఇండియావట్ల చర్చిల్ వైఖరికి నియామకం నిదర్శనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:—

సర్ రోజరు లమ్లీగారి స్థానే కర్నలు రై. ఆ. డేవిడు జాన్ కాల్విల్‌గారు బొంబాయి గవర్నరుగా నియమింపబడిరని, ఈ నియామకమును రాజుగారు అంగీకరించిరని, నేడు ప్రభుత్వ ప్రకటనలో గలదు. సర్ లమ్లీగారి ఉద్యోగకాలం 1943 మార్చి 17 తో పూర్తి అగును.

కొత్త గవర్నరుగారు పార్లమెంటు సభ్యులు. వీరికి 48 యేండ్లు. పార్లమెంటులో మంచివాక్చక్యం గల యువకు డనిపించుకొనెను. పొడగరి, అందగాడు, శాంత స్వభావుడు. స్కాచిదేశస్థు డని ఆయన సౌమ్యప్రవర్తన విశదంచేస్తుంది. ఆయన వ్యాపారస్థుడు. కిందటియుద్ధంలో స్కాటిషు రెజిమెంటులో పనిచేసెను. ఇకను స్కాట్లండు సహాయమంత్రిగా పనిచేసెను. విదేశవ్యాపారశాఖ కార్యదర్శిగాను, ఆర్థికశాఖ కార్యదర్శిగా నుండెను.- అని రాయిటరు పార్లమెంటరీ విలేఖరి వ్రాసెను.

చర్చిలు విధానం వ్యక్తమైంది

మా ఢిల్లీ ప్రత్యేక విలేఖరి కొత్త బొంబాయి గవర్నరు నియామకం గురించి వ్రాస్తూ యీయన నెవరున్నూ ఢిల్లీలో యెరగరనిన్ని రాజకీయంగా ప్రాముఖ్యం లేదనిన్ని, యీయనను చర్చిలుగారే స్వయంగా నిర్ణయించుటంచేత ఇండియా విషయంలో చర్చిలుగారివిధానం వ్యక్తమవుతున్నదనిన్ని తెల్పిరి. బ్రిటిషు వర్తక శిఖామణిని కాల్విలువంటివారిని ఇండియా గవర్నరుగా చేయటం యిదే మొదటిసారి కాబోలు.

లమ్లి రాజప్రతినిధిగ వుండరు

లమ్లిగారు ఆరోగ్యకారణాలచేత వైస్రాయి పదవి నంగీకరించలేదని యిక్కడ అనుకొనుచున్నారు.

సర్ డిల్‌గారి విరమణకు కారణం

ఇదివరలో సర్ జాన్ డిలంగారిని గవర్నరుగా నియమించినా, వారు వాషింగ్టనులో జాయింటు స్టాఫుమీటింగులో యుద్ధనిర్వహణకార్యములలో నుండవలెనని చర్చిలుగారి అభిమతమును సర్ జాన్ డిలుగారు అంగీకరించుటంచేత కొత్తవారిని నియమించవలసి వచ్చినట్లు ప్రభుత్వప్రకటన వివరణలో గలదు.





హెడ్ ఆఫీసు : తణుకు పో॥ గోదావరి.

ప్రకటన

సంటూరుపల్లులోని అమృతలూరు, మరియు పరిసరగ్రామములలో మేము మా ఆంధ్ర దిన, సచిత్ర వార, భారతీ పత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరుగా మా బుగ్గిల న్యూస్ వెండర్ గాలైన శ్రీ ఆరికపూడి వెంకట్రామచౌదరి గారినే నేటి (5-12-42) నుండి నియమించినాము.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా కోరుకొండ గ్రామ కాపురస్తులున్నూ మా కంపెనీ నెం. 12675 దు పట్టాదారులున్నూ అగు చంద్రగంటి ధర్మరాజుగారు తమకొసగిన పట్టా-యుద్ధ పరిస్థితులననుసరించి రంగూను వదలివేయు సందర్భములో- పోయిన దనియు, మాప్లికేట్ పట్టా యివ్వవలసినదిగా కోరియుండిరి. కావున, యీ తేదీనుగాయతు ఒక నెలదినములలోగా ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల మాకు తెలుపగోరెదము. లేని యెడల వారికి మాప్లికేట్ జారీచేయబడును.

బందరు, 1-12-42
ధూర్జటి సుబ్రహ్మణ్యం, కమిటీ కార్యదర్శి
ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తా॥

చంద్రపాడియ శ్రోత్రియంగ్రామం కవులయగాని అమ్మకమునకు గాని తీసికొనుటకు ఆఫరులు కోరబడుచున్నది. 65 యి॥ల తోట భూమి (శ్రోత్రియందానమునకు చెందిన 11 బావుల కలవు.) 81 యి॥ 80 సెం॥ యిళ్లస్థానం స్తలాలతో చేరి 142 యి॥ పల్ల పుభూమి, సాగుచేయుటకు వీలగు యితర మెరకభూములు మొత్తం కలిసి 1825½ యి॥ల భూములు కలవు. సదరుగ్రామం రెవిన్యూ డిమాండు రూ. 1,257/-, ప్రభుత్వానికి చెల్లించవలసిన కిస్తీ రూ. 254/- కవులను తీసుకునే పక్షాన, టెండరుదారు ముందుగా ఒక సంవత్సరపు కవులు మొత్తమును డిపాజిట్టుచేసి అంగీకరించిన నియమితకాలమునకు, కవులు ఖరారు నామాన్యాన్ని, రిజిస్టరు చేయబడెను. అందులో, సదరు గ్రామమునకు సంబంధించిన ఖర్చులన్నిటిని భరించి ట్రస్టు బోర్డునకు, సంవత్సరమునకు యెంత నికర మొత్తమును చెల్లించేది తెలుపవలెను. తన ఆస్తియొక్క వివరాలు, ఆదాయం మొదలైనవి సవిస్తరంగా తెలియపరచవలెను. సీల్డు టెండర్లు ది 1942 డిశెంబరు 22 వ తేదీ లోపుగా, మద్రాసు జి. టి. పంచయ్యప్ప ట్రస్టుబోర్డు శెక్రటరీ గారికి చేరులాగున పంపుకొనవలెను.

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అను దినము రెండువింట్ల పైత్యరసము స్రవించునచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును, మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు. శ్వాస వాసనవేయును. రుచి తప్పును, అపానవాయువు తిరస్కరించును. తలతిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుట కసహ్యముగాను, దుర్వాసన చేయుచు, దీర్ఘాలోచనాతత్పరులగుదురు. ప్రతివాడు మీ వద్ద నుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ కుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల పొడరమే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానికరితమయిన మూలికసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును, నేటినుంచి ఆ విధానము ననుసరించి నివింపుడు.

CARTER'S

గంటలపంచాంగం

విత్రభాను సం॥ కార్తీక బ॥ త్రయో॥ 1943 సం॥ డిసంబరు 6 ఆదివారం

ఆ॥ త్రప 11-52 విశా రా 12-9 వర్జ్యం ఉ 6 50 మొ 8-2 కు.

బ॥ చతుర్దశి డిసంబరు 7 సోమవారం

సో॥ చతు ప 10-8 అనూ రా 10-58 వర్జ్యం తె 4-10 మొ 5-40 కు.



ఆంధ్రపత్రిక

1942-వ సం॥ డిసంబరు 5 తేది శనివారము

కాలనీల భవిష్యత్తు

'రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యం' అనినుంచీ జర్మనీకి కన్నెర్రగా వుంటూ వచ్చింది. 1914 లో పాశ్చాత్య జాతులు యుద్ధానికి తలపడటానికి సామ్రాజ్య కాంక్షే ప్రధానకారణం. మొదటి ప్రపంచయుద్ధంలో జర్మనీ ఓడిపోయి తన వలసరాజ్యాలను కాస్తా పోగొట్టుకుంది. కోల్పోయిన వలస రాజ్యాలను తిరిగి సంపాదించుకోటానికీ, ఐరోపాఖండంలో ఆధిపత్యం గడించుకోటానికీ 1939 లో జర్మనీ తిరిగి రెండవ ప్రపంచ యుద్ధానికి సంసిద్ధమైంది. ఇంతవరకు ప్రపంచంలో జరిగిన దారుణసంగ్రామాల కన్నిటికీ ఈ సామ్రాజ్య దాహమే, ఈ వలసరాజ్యాల పోటీయే ప్రధానహేతువని చెప్పవచ్చు. యావత్ప్రపంచానికీ మహా నష్టాన్ని కట్టికుడిపిన ఈ రెండు సంగ్రామాల ఫలితంగా ఇకమీదటనైనా పాశ్చాత్యజాతులలో ఈ సామ్రాజ్యకాంక్ష నశిస్తుందనీ, వలసరాజ్యాల పేరుతో ఒకజాతి నొకజాతి కొల్లగొట్టడం అంతరిస్తుందనీ ప్రాచ్య దేశాల్లోనీ, పాశ్చాత్యదేశాల్లోనీ భావుకులనేకులు నేటికీ ఆశిస్తూనే వున్నారు. కాని, ప్రస్తుతం అధికారంలో వున్న బ్రిటిషు రాజ్యాంగ వేత్తలు మాత్రం ఈ సంగ్రామాల వల్లనూ, వాటివల్ల ఏర్పడిన మహా సంక్షోభంవల్లనూ ఈ మాత్రమైనా గుణపాఠం నేర్చుకోలేదని ఇటీవల వారుచేసే ప్రసంగముల వల్ల విదిత మవుతున్నది.

కాచిపోసి వడగట్టిన సామ్రాజ్యవాది బ్రిటిషుప్రధానమంత్రిచర్చిల్. బ్రిటిషుసామ్రాజ్యం నా చేతుల్లో నించి జారిపోనివ్వనంటూ మొట్టమొదట ఈ కేకను లేవదీసినవాడు కూడా చర్చిల్ మంత్రిసత్తముడే. నాయకు డావిధంగా మాట్లాడిన తరువాత అతడి అనుచరుడైన క్రాన్‌బోరన్ ప్రభువు 'బ్రిటిషు వలసరాజ్యాల సామ్రాజ్యం ముగియబోవటంలేద'ని బహిరంగంగా చాటటంలో ఆశ్చర్య మేమీ లేదు.

వలసరాజ్యాల ప్రజలకు బ్రిటిషు వారొనర్చిన మహోపకారాలను క్రాన్‌బోరన్ ప్రభువుగారు వేనోళ్ల స్తుతించారు. ఆర్థికంగాను, సాంఘికంగాను, నైతికంగాను, రాజకీయంగాను, వేయేల, సర్వతోముఖంగా వలసరాజ్యాలవారు సంపత్సమృద్ధితో తులతూగుతూ వుండటానికి బ్రిటిషువారి ధర్మకర్తృత్వమే కారణమన్నారు. తమ పరోపకార పారీణతను గూర్చి బ్రిటిషు పరిపాలకులు తమపై తామె న్నెన్ని ప్రశంసలో కురిపించుకోవచ్చు. అనాగరికులైన వలసరాజ్యాల ప్రజలను నాగరకులుగా మార్చటానికే తాము భూమిపై అవతరించామని భావిస్తూ వుండవచ్చు. కాని, ఇంతకాలం వలసరాజ్య ప్రజలపై నిర్నిరోధమైన ప్రభుత్వం చలాయించిన పిమ్మట కూడా వలసరాజ్యాల ప్రజలు స్వపరిపాలనకు అనర్హులై వుండటం తమ పరిపాలనా విధానానికి తీరని కళంకంగా వీరు పాటించ రెందుచేత ?

బ్రిటిషు వలసరాజ్య విధానానికి స్వపరిపాలనాయుత మగు జాతీయతను గడించిన కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలండ్, దక్షిణాఫ్రికాలను క్రాన్‌బోరన్ ప్రభువుగారు లక్ష్యప్రాయంగా పేర్కొన్నారు. కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలండు మొదలైన దేశాల ప్రజలు కొంతకాలంక్రిందట ఆ దేశాలకు వలసవెళ్లిన బ్రిటిషు సంతతివారే. 'వీరు మా రక్తసంబంధులు, మా చుట్టాలు, మా పక్కాల'ని చర్చిల్ ప్రధాని ఏ పొద్దూ అంటూవుంటంలేదా? కాబట్టి ఈ దేశాల సామ్యం తక్కిన వలసరాజ్యాలకు ఎంతమాత్రం వర్తించదు. తమ జాతికీ, తమ తెగకూ చెందిన ప్రజలను మినహాయిస్తే— ఇండియా సహా—బ్రిటిషు సామ్రాజ్యంలోని ఇతర పరాధీన జాతుల స్థితిని గూర్చి బ్రిటిషు పరిపాలకులు గర్వించవలసిందేమీ లేదు. బ్రిటిషు పాలకవర్గంలో తానొకడు కాకపూర్వం స్టాఫర్డ్ క్రిప్సుగారే బ్రిటిషు సామ్రాజ్యాన్ని చూసి అవమానంతో తలవంచని ఆంగ్లేయుడుండడు' అనలేదా? నిన్నగాక మొన్న పార్లమెంటులో చక్రవర్తి ప్రసంగానికి సవరణను పాడించిన కామన్సు సభ్యుడు 'బ్రిటిషుసామ్రాజ్యంలో వుండే పసుపు, నలుపు, గౌరవర్ణపు ప్రజలు కొల్లగొట్టబడుతూనే వున్నారు. వీరికి ప్రజాస్వామిక హక్కులే లేవ'ని చాటలేదా? ఐతేనేం, అధికారపు రుచి మరగిన బ్రిటిషు యజమానులకీ మాటలు చెవికెక్కుతాయని అనుకునే వాడే మందమతి.

అంధప్రాయమైన ఈ ఆత్మసంతృప్తితోటే క్రాన్‌బోరన్ ప్రభువుగారు ఈ యుద్ధంలో మలయాను కోల్పోవటానికి కారణం మలయాదేశస్థులకు స్వపరిపాలనాధికారం లేకపోవటం కాదన్నారు. బర్మా, మలయా పరిస్థితుల నెరిగిన వారెవ్వరుగాని క్రాన్‌బోరన్ ప్రభువుగారి మాటలతో ఏకీభవించలేరు. మలయా జపానువారి చేతుల్లో బడేవరకూ ఆ దేశంలోనే వుండి వచ్చిన ఆంగ్ల బారిష్టరు రోలెండ్ బ్రాడెల్‌గారు మొన్నిమధ్య మదరాసులో మాట్లాడుతూ యుద్ధానంతరంకూడా బ్రిటిషు ప్రభుత్వం వలసరాజ్యాల విషయంలో వెనకటి విధానాన్నే అనలంబించేట్టయితే చర్చిల్‌గారున్నూ, వారి తరువాతి వారున్నూ బ్రిటిషు సామ్రాజ్యాన్ని తప్పకుండా కోల్పోతారన్నారు.

వలసరాజ్యాల విధానంలోనైనా అంతరాంతరాలు వుంటవని క్రాన్‌బోరన్ ప్రభువుగారన్నారు. ఇండియా అధినివేశమూకాదు, వలసరాజ్యమూ కాదు. కాని, కొంచెం కుడి ఎడమగా వలసరాజ్యాలలో అవలంబించబడే విధానమే ఈ దేశానికి కూడా వర్తించవచ్చు. కాగల రాజప్రతినిధిగా క్రాన్‌బోరన్ ప్రభువుగారి పేరు కూడా సూచింపబడుతూ వుండటంచేత భారతదేశ విధానాన్ని గురించి కూడా క్రాన్‌బోరన్ ప్రభువు గారి వుద్దేశాలు ఎలాంటివో ఈ ప్రసంగం ద్వారా కొంతకు కొంత వూహించుకోవచ్చు.

స్మాలెన్స్కు ముట్టడికి రష్యా సన్నాహములు

స్టాలిన్‌గ్రాడురంగంలో జర్మనుల తిరుగుదాడులు

ప్రధాననేనలను పునరాయత్తమొనరించు ప్రయత్నము

మాస్కో, డిశంబరు 4:—

స్మాలెన్స్కు నగరమునకు 75 మైళ్ల ఈశాన్యమున నున్న బియుల్వైవ సంఖ్యాధిక్యత గల రష్యనుసేన గొప్ప టాంకుసముదాయముతోను బాంబరు విమానములతోను సంరంభించెననియు ఇందువల్ల జర్మనులకు ముఖ్యస్థావరముగానున్న స్మాలెన్స్కు నగరమునకు ముప్పువచ్చెననియు జర్మనులు బయటపెట్టిన వార్తలను బట్టి రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఊహించుచున్నాడు.

స్మాలెన్స్కు రంగం

మాస్కో, డిసెంబరు 4:—

స్మాలెన్స్కు రంగములోని ఇతర ముఖ్య విశేషములు రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతములను బట్టి ఇట్లు తెలియుచున్నవి:—

"స్మాలెన్స్కు రంగంలోని వెలికీల్యూకీకిని, తూర్పున మాస్కోరంగములోనున్న రెజెవుకును మధ్యగల ప్రదేశంలో పోరాటము సాగుచున్నది. రెజెవుకు పడమర కన్నులు కప్పివేయు మంచులో రష్యనులు పురోగమనము సాగించగలిగిరి. పురోగమనము సాగించి రెజెవు వెలికీల్యూకీల మధ్య ఒకచోటును పట్టుకొని అచ్చటికి దక్షిణముగానున్న ఒక బ్రాంచి రైలుమార్గమును చేరుకొనిరి. శత్రువు నిలువలోఉంచిన సేనలను ఇచ్చటికి తెప్పించి వాడుచున్నను రష్యనుల ఉరవడిని ఆపగలుగుటలేదు. 60 టాంకులతో రెండు జర్మను రెజిమెంటులు సలిపిన తిరుగుదాడి వెనకకు మరలింపబడెను.

జర్మనుసేనల స్థితి

'ఒంటరిగా చిక్కిపోతిమి - మాకు సహాయము కావలెను' అని ఇచ్చటి జర్మనుసేనలు పంపు నిస్తంత్రీవార్తలనేకము జర్మను కేంద్రస్థానమునకు చేరుచున్నవి.

వెలికీల్యూకికి తూర్పున శత్రువు కొనివచ్చిన క్రొత్తసేనలు, రష్యనుసేనల గమనమును ఇంకనిరకు నిలిపివేయలేదు. క్రొత్తసేనల సహాయము లభించిన కొలదిని శత్రువు గావించు తిరుగుదాడుల తీవ్రత హెచ్చుచున్నదని మాత్రము చెప్పవచ్చును.

కడచిన మూడు దినములలో కొన్ని వేల మంది శత్రుసైనికులు మృతిపొందిరి. శత్రువు విడిచిపోయిన 10 లక్షల వరుసల మందుగుండ్లు రష్యనుల వశమయ్యెను.

మాస్కోరంగం

మాస్కోరంగంలో రెజెవువద్ద నున్న శత్రు రక్షణస్థానములు చాలావాట్ల భేదింపబడినవి. ఇచ్చట వాళ్లుగీ గారు క్రొత్త జర్మనుసేనలను పంపియు, ఈ పట్టణమునకు పడమరగానున్న రక్షణము భగ్నము గాకుండ నివారింపజాలకపోయెను.

ఈరంగంలో చాలా స్థలములను శత్రువు వదలిపెట్టవలసివచ్చెను. శత్రువుకు సప్లయి వచ్చుమార్గములను తమ స్వాధీనమునకు తెచ్చుకొని సప్లయిలను ఆటంకపరచుట రష్యనుల ముఖ్యలక్ష్యమై యున్నది.

రష్యను యుద్ధతంత్రం

ఒకేచోట బలమైన జర్మను సైన్యమును కేంద్రీకరించుటకు వీలులేకుండ అనేకస్థలములకు సంపునట్లు చేయుటకై వీలైనన్ని ఎక్కువస్థలములలో యుద్ధము బయలుదేరదీయుట ఇచ్చటి రష్యనుల యుద్ధతంత్రము.

రెజెవు - వ్యాస్మా రైలుమార్గము

రెజెవుకు సప్లయిలు కొనివచ్చు ముఖ్యమగు రెజెవు - వ్యాస్మా రైలుమార్గమును తిరిగి స్వాధీనపరచుకొను నుద్దేశ్యముతో జర్మనులు చేసినప్రయత్నము ఫలవంతము కాలేదు. పైగా విశేష సైనికనష్టమునకు కారణమయ్యెను.

జర్మనులకు సప్లయిలు వచ్చుమార్గములు క్రమముగా రష్యనుల వశమగుచున్నవి.

లెనిన్‌గ్రాడు రంగం

ఇంకను ఉత్తరమున లెనిన్‌గ్రాడు రంగంలో ఇల్మెన్ సరస్సుకు ఈశాన్యమున 45 మైళ్ల దూరమునను, లెనిన్‌గ్రాడు-నెవెలు రైలుమార్గమునకు 80 మైళ్ల తూర్పునను గల డెమియాన్స్కు పట్టణ సమీపమున జుకోవు గారి రష్యనుసేనలు కొత్తగా యుద్ధము ప్రారంభించినవి. రష్యా ఉత్తరభాగము నుండి దక్షిణమునకు పోవు రైలుమార్గములలో లెనిన్‌గ్రాడు నెవెలు రైలుమార్గము ముఖ్యమైనది.

లండను, డిశంబరు 5:—

రెజెవుకు పడమర ఒక ప్రదేశములో గల స్థలముల నన్నిటిని ఆకస్మికముగా వాడివేడలి రష్యనులు ఆక్రమించిరని రష్యను రేడియో నేడుదయం ప్రకటించినది. శత్రువు భయభ్రాంతుడై విశేషముగా క్రొత్త సేనలను చొప్పించుచున్నాడు.

స్టాలిన్‌గ్రాడురంగం

దక్షిణమున స్టాలిన్‌గ్రాడు రంగములో డాన్-వాల్గాలమధ్య రష్యనుసైనిక వలయములో చిక్కిపోయిన తమసేనలను క్రొత్త వ్యూహముగా అమర్చి జర్మనులు యుద్ధసన్నద్ధమొనరించుచున్నారు.

స్వవధి సంపాదించుకొనుటకై జర్మనుల తంత్రము

ఎల్లైనను శత్రువులయమును భేదించి బయటపడవలెనను మొండిపట్టుదల వారిలో గోచరమగుచున్నది. ప్రధాననేనలను యుద్ధమునకు ఆయత్తమొనరించుటలోగా వాటి మీదకు రష్యనులు వచ్చి పడకుండ నివారించుటకుగాను అగ్రమునున్నతమ సైనిక దళములను వారు తిరుగుదాడులు గావించుచుండు నిమిత్తము పంపుచున్నారు. కాని ఆ తిరుగుదాడు లొక్కటియు ఇంతవరకు సఫలముకాలేదు. అన్నిటిని రష్యనులు తిరుగగొట్టి జర్మనబలముగల స్థావరముల నొకదాని వెంబడి ఒకదానిని ఫిరంగుల ప్రయోగముచే ధ్వంసము చేయుచున్నట్లు రష్యను ప్రకటనలో కలదు.

జర్మనుల తిరుగుదాడులు పెద్దయెత్తునున్నవని భావింపరాదు. రష్యను సేనల మర్మగల రోడుమార్గములను రైలుమార్గములను నాశనముచేయు సంకల్పముతో నలభై ఏభైమంది శత్రుసైనికులుగల జట్లు బయలుదేరుచున్నవి. కొంచెము ముందుకురానిచ్చిన తర్వాత వాటిని రష్యనులు మట్టుపెట్టుచున్నారు.

డాన్ వాల్గాల మధ్య స్థితి గతులీ రీతిగా నుండగా స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున క్రాస్నోడారు రైలుమార్గముమీదను కలాముక్ బయలు ప్రదేశములోను కూడ కొన్ని కోటలను రష్యనులు వశపరచుకొనిరి. ఇచ్చట కాకసస్ సైనికదళములు జర్మనులను తెగటార్చుటలో ప్రముఖపాత్ర వహించుచున్నవి. శత్రువు పారిపోవు మార్గములో వంతెనల నశీకరించుచుండగట్టి అతనికి చెప్పరాని ఇబ్బందికలుగజేసెను. ఒకచోట కాకసస్ దళములపై శత్రువు ఫిరంగిసంక్షేపణ మొదట కురిపించినతర్వాత శత్రుటాంకులు ధైర్యముచేసి ముందుకు వచ్చెను. వాటిని కాకసస్‌సేన వరుసగా ధ్వంసముచేసి తరిమివేసినది.

జర్మనులకు తిండి లేదు

డాన్ వాల్గాల మధ్య చుట్టుముట్టబడిన పాన్‌హాత్‌గారి జర్మనుసేనలకు ఆహారపదార్థములను పంపుటకు జర్మనులు పడిన పాట్లు ఇంతవరకు ప్రయోజనకారి కాలేదు.

నగరములో

స్టాలిన్‌గ్రాడు నగరములో. వాట్కొ మెమిషిన్‌బాబిన్స్కి, బాబోవ్, చిస్కోవ్ మెటెరిన్, డెరెవ్, పార్షిన్ భాగములను జెర్మెకాన్ రయిలుస్టేషనును రష్యనులు తిరిగి పట్టుకొనినట్లు వారి సైనిక ప్రకటన తెలిపియుండెను.

డాన్‌తూర్పుతీరమున కొన్ని ముఖ్య స్థలములను స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున ఒక ముఖ్య స్థలమును పట్టుపడినట్లు చివ్వరకు వెలువడిన రష్యనుప్రకటన తెలుపుచున్నది. ఈ ముఖ్యస్థలమును రక్షించుకొనుటలో వెయ్యిమంది శత్రుసైనికులు ప్రాణములు విడిచిరి.

కాకసస్ రంగం

రష్యనులదే పైచేయి

మాస్కో, డిసంబరు 4:—

కాకసస్ రంగములో యుద్ధమునుగురించి రష్యను ప్రకటనలు మాకీభావము వహించుచున్నవి. జర్మనులు బయటపెట్టుచున్న వార్తలనుబట్టి రష్యనులు టెరెక్ నదీప్రాంతమునను టుయాప్సీకి ఈశాన్యమునను గొప్ప యుద్ధములు సాగించుచున్నట్లు తెలియుచున్నది. అచ్చట మరల వారిదే పైచేయి యైనది. గొప్ప విజయము చేకూరువరకు సంగతి బయటపెట్టకుండుట రష్యనుల స్వభావము.

20 వేలమంది రష్యను ఖైదీల మరణం

తమకు ఖైదీలుగా చిక్కిన 20 వేలమంది రష్యనుసైనికులు తిండిలేక మరణించినట్లు ఫిన్లండు సర్వసేనాని మాన్నర్‌హీంగారు ప్రకటించిరి.

ధార్వారులో బాంబు ప్రేలుడు

(*)

రాజకోటలో తేజికి నిప్పు

బెల్గాంవద్ద టపాసంచుల అపహరణ

(అసోసియేటెడ్ ప్రెస్)

ధార్వార్, డిసెంబరు 4:—

కర్నాటక్ కాలేజీలో యీవారం మధ్యాహ్నం ప్రేలుడు సంభవించెను. గ్యాలరీ హాలులో మూతయుండిన ఒక సీసా పడియుండెను. దానిని కాలేజి జవానులు తీసివేయటానికి యత్నించగా అది ప్రేలెను. ఇద్దరు జవానులకు కొద్దిగా గాయాలు కలిగెను.

మెయిలుబస్సు అటకాయింపు

రత్నగిరి, డిసెంబరు 4:—

బెల్గాంనుండి సంతవాడికి వెళ్లుచుండిన ఒక మెయిలుబస్సును అంబోలికనుమలలో వెండగడ్ వద్ద మంగళవారము నాడు ఒక గ్యాంగు అటకాయించి అన్నిటపాసంచులను ఎత్తుకొనిపోయినట్లు వెంగుర్లానుండి వార్త తెలియవచ్చెను.

కాలేజిగది కాలిపోయెను

రాజకోట, డిసెంబరు 5:—

ధర్మేంద్రసింహ కాలేజి సమస్తాగది బుధవారంరాత్రి కాలిపోయెను. మంటలు యితరభాగాలకు వ్యాపించకుండా అధికారులు జాగ్రత్తపడిరి.

తెనాలి జరిమానాలు

పురప్రముఖులు ప్రభుత్వ కార్యదర్శిని కలుసుట

మదరాసు, డిసంబరు 5:—

తెనాలిపురముపై విధించిన సాముదాయిక పన్ను చాలా జాస్తిగానున్నదని విన్నవించుటకు రాయబారంవచ్చిన పురప్రముఖులు నిన్నను ప్రభుత్వ ప్రధానకార్యదర్శియగు ప్రీస్ట్‌లీగారిని దర్శించి విన్నవించిరి.

తెనాలినుండి వచ్చిన వర్తక ప్రతినిధులు సాముదాయిక జరిమానాలు విధించి, వసూలు చేసిన విషయములో తమలో కొందరికి కలిగిన అన్యాయము గురించి, విభజన నిర్ణయము సరిగాలేదనియు, ప్రభుత్వ కార్యదర్శికి విన్నవించిరి. కార్యదర్శి అన్నియు శ్రద్ధగా వినిరి.

మదరాసునకు బియ్యం

మదరాసు, డిశంబరు 5:—

ప్రభుత్వంవారు యిరవైజిల్లాలనుండి మదరాసునకు తెప్పిస్తున్న 2000 టన్నుల బియ్యం సోమవారం రానున్నవి. అవి వర్తకులకు పంచి విక్రయించబడును.

ఎస్. సత్యమూర్తిగారు

ఎస్. సత్యమూర్తిగారు, ప్రస్తుతం అమరావతిలో నిర్బంధమునందున్నవారు మదరాసు జనరలు ఆస్పత్రిలో చికిత్సకై రప్పింపబడుదురని తెలియుచున్నది.

రాకపోకలు

మదరాసు, డిశంబరు 5:—

శ్రీ యస్. వి. రామమూర్తిగారు, జే. ఎట్టాల్, సి. జి. డబ్ల్యూ. కార్డన్ (యం. యస్. యం. రైల్వే జనరలు మేనేజరు) గార్లు నిన్న రాత్రి బెంగ్లూరుకు వెళ్లిరి.

యఫ్. డబ్ల్యూ. స్టీవర్టుగారు రివిన్యూ బోర్డు సభ్యుడు కాకినాడనుండి నిన్న పురికి తిరిగి వచ్చిరి.

ఏ. ఇ. రైట్‌గారు సాల్టు రివిన్యూ కలెక్టరు నిన్న రాత్రి చీరాల వెళ్లిరి.

కే. శివానందంగారు ప॥ గో॥ నుండి కృష్ణజిల్లా డెప్యూటీ కలెక్టరుగా మార్చబడిరి. ఎ. సూర్యారావునాయుడుగారు ప॥ గో॥ జిల్లా డెప్యూటీ కలెక్టరుగా నియమింపబడిరి.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి

కుష్టు - సుఖి - చర్మ - బొల్లి

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకనిపెట్టి వేనకు వేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుట చే.

వివరములకు:— (4-65)
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (పయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

మీ ఆరోగ్యమునకు
వెన్నతాచిన
నేతి ఫలహారములు
శ్రీకృష్ణాలంచ్ హోమ్
భోజన, ఫలహారశాల
పవరుపేట, ఏలూరు.

నోటీసులు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు.
ఎస్. సి. 1003 ఆఫ్ 1942.
వాది:—సి. జి. షేత్.
ప్రతివాది—మూర్తి స్టోర్సుతరపు సోలా ప్రొప్రయిటరు, పాంబాయి ర్తి.

ఇందుమూలమున తెలియజేయునదేమనగా ప్రతివాదికి వాది 8-2-1939 తేదీ అమ్మి తెలిపరిచేన సరుకులబాపతు యిచ్చ తేలిన బాకీ రు 108-6-3 వడ్డీ, ఖర్చులతో రాబట్టుకొనుటకై జేసిన పైదావా పరిష్కారమునకు 2-వ కోర్టు 10-12-1942 తేదీకి వాయిదా వేయబడినది. ఆరోజు ప్రతివాది కోర్టుకు హాజరు కానియెడల దావా పరోక్షముగా పరిష్కరింపబడును.

మద్రాసు. 4.12.42.
పి. కే. జానకిరాం, వాదితరపు అడ్వొకేటు.

మద్రాసు హైకోర్టు
ఐ. పి. నెం. 392 ఆఫ్ 1936.
అప్లికేషను నెం. 8.6 ఆఫ్ 1942.
ఇన్సాల్వెంటు పి. రాజా బహదూర్ వి యములో

1. గాజుల వెంకటనరసింహారావు 2. గాజుల అప్పిరెడ్డెయ్యగార్లకు, చెవుకులవారి మేడ, సూరిసేట్టు, తెనాలి.

ఇందు మూలమునగా తెలియజేయునదేమనగా మీ రిచ్చిన ఇండెమ్నిటీవల్ల మీరు రూ 5082-7-5 లు చెల్లించునట్లు ఆర్డరుకోరి దాఖలు చేసుకొన్న పైదరఖాస్తు విచారణకు ది 21-12 1942 తేదీకి వాయిదా వేయబడినది.

వి. త్యాగరాజ అయ్యర్,
ఆఫీషియల్ అసైనీ.

కొవ్వూరు డి॥ ము॥ నారి కోర్టులో
O. S. 204/1942
వాది:—కోమారి విశ్వనాథంగారు.
ప్రతివాదులు:—1 కోళ్లు సుబ్బపతిరావు, 2. పిల్లారిశెట్టి రామారావు, 3. యీ నరసింహారావు, 4. యీ రామారావు, 5. యీ సత్యనారాయణ, 6. యీ చలమయ్య, 1, 3, 4, & 6 ప్రతివాదులు సా॥ తాడేపల్లిగూడెం 2 ప్రతివాది బందరు 5 ప్రతివాది భీమవరం.

పైనటికి ప్రతివాదులు యివ్వవలసిన ప్రాంశరికోట్లు బాకీ రు. 1993-8-0 లకు యీదావా వేయబడినది. యీ దావా సమన్లు 1 to 4 & 6 ప్రతివాదులకు ఎన్నిసార్లు పంపినను అందుట జరగనందున యీ పత్రికలో ప్రచురించుట మూలంగా substituted service జారీచేయించుటకు వుత్తర్వు తెచ్చినారు. దావా వాయిదా ది 7-12-42 అయివున్నది. కనుక ప్రతివారు లెఖ్ఖకెయినా దావానుగురించి వుండే వారు 7 వ తేదీ పగలు 11 ఘంటలకు కోర్టు నా యెదుట హాజరై తెలియపర్చుకోవలెను. లేనియెడల సదర్లను ఎక్సుపార్టీ చేసి దావా డిక్రీ యివ్వబడును.

సి హెచ్. ఎల్. కే. రమణరాజు,
వాది వకీలు.

తూ॥ గో॥ జిల్లా అఫీషియల్ రిసీవరు ఆఫీసు, రాజమండ్రి.
O.R. 202 of 1933 I.P. 14 of 1932
Sub Court, Rajahmundry.
ఇన్సాల్వెంటు: చిట్టూరి వెంకట్రాజు.

